1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన రచన

*వర్షం! వర్షం!! వర్షం!!!*

గడచిన అయిదేళ్లుగా విశాఖపట్నంలో ఇంత పెద్ద వర్షం కురిసినట్లు లేదు. ఇంటి నుంచి బయటకు కదలనివ్వకుండా ఆదివారం పట్టుకుంది వర్షం.

# అరకులోయకత

**— రావిపల్లి నారాయణరావు**

హోరు గాలితో జోరుగా పడుతోన్న వర్షానికి ప్రకృతి చల్లబడి పోయింది.

ఎక్కడో బీరువా అడుగున పడి వున్న స్వెట్టర్ తీసి తొడుక్కోకుండా ఉండలేకపోయాను నేను.

ఇంకా టైమ్ పదకొండు కాలేదు కదా, భోజనానికి తొందర్లేదని శ్రీమతికి చెప్పి, వారపత్రికలోని పేజీలు తిరగేస్తూ వాలు కుర్చీలో కూర్చున్నాను.

పత్రికలోని కథ చాలా సస్పెన్సుతో సాగుతోంది. చదవడంలో లీనమైపోయాను. అంతలో టేబుల్ మీదున్న ఫోను గణగణ మంది. రిసీవర్ చెవిదగ్గర పెట్టుకున్నాను—

"గుడ్ మార్నింగ్ రామశర్మగారూ! మీ పనికి నేనేం అంతరాయం కలిగించడం లేదు కదా! మరేం లేదు. గురువుగారు వచ్చి పది నిముషాలైంది. మిమ్మల్ని తొందరగా రమ్మంటున్నారు."

సూ్యనారాయణ చెప్పాడు. ఇప్పుడే బయల్దేరి వస్తున్నానని చెప్పి రిసీవర్ని హూక్ మీద పెట్టాను.

గురువుగారంటే రాఘవరావుగారు. ఆయన రిటైర్డు రైల్వే ఆఫీసర్. సూర్యనారాయణ కాలేజీ లెక్చరర్. మేము ముగ్గురం స్థానికంగా ఉన్న నాటక సమాజ వ్యవస్థాపకులం. అందుకే చాలా సన్నిహితులమైపోయాం.

ఎంత ఎండ కాసినా, వర్షం కురిసినా, ప్రకృతి తలక్రిందులైనా ఆదివారం మేము ముగ్గురం ఎక్కడో ఒక దగ్గర కలుసుకోనిది ఉండలేము.

ఇప్పుడే వస్తానని శ్రీమతితో చెప్పి రైన్ కోట్ వేసుకుని స్కూటర్ మీద సూర్యనారాయణ యింటికి బయల్దేరాను. ఇల్లు దగ్గరలోనే ఉన్నా, వర్షంలో స్కూటర్ మీద వెళ్ళడానికి కొంచం అవస్థపడాల్సి వచ్చింది.

"రండి. రండి చాలా రోజులైంది మిమ్మల్ని చూసి." అన్నాడు సూర్యనారాయణ, గేటు తలుపు తెరుస్తూ.

"చాలా రోజులంటే వారం రోజులనా మీ ఉద్దేశం?" అన్నాను.

"అవును మరి, ఈ మధ్య పార్కులో కూడా కలుసుకోలేదు కదా!" అన్నాడు రాఘవరావు, వర్షపు జల్లుకు తడుస్తున్న తన స్కూటర్ని ముందుకు జరుపుతూ. ఆ ప్రక్కనే నా స్కూటర్ని కూడా పెట్టి లాక్ చేశాను.

నేను, రాఘవరావు సోఫాలో కూర్చోగానే అప్పుడే వేయించిన వేడి వేడి పకోడాలు మూడు ప్లేట్లు లోపలినుంచి తీసుకొచ్చాడు సూర్యనారాయణ.

"ఈ వర్షానికి యీ పకోడా తినండి గురువుగారూ, చలీ గిలీ దగ్గరకు రాదు." అన్నాడు సూర్యనారాయణ ప్లేట్లు మా ముందు పెడుతూ.

"ఇదిగో సూర్యనారాయణా! తినాలనుకుంటె మరో ప్లేటు కావాలని అడుగు. మీ ఆవిడ తెస్తుంది. కాని యీ రుచుల పేరు చెప్పి ఇండైరెక్ట్‌గా మా మీద పెట్టడం దేనికి?" పకోడా ప్లేటు నందుకుంటూ అన్నాడు రాఘవరావు.

"భలేవారండి గురువుగారూ! మా ఇంట్లో నాకు మొహమాటం ఎందుకండీ."

"మా వారి కిష్టమని పకోడా చేశాను. మీ రొస్తున్నారని తెలిసి మిర్చి బజ్జీ స్పెషల్‌గా చేశాను" శ్రీమతి కాంతం ముగ్గురి ప్లేట్లలో రెండేసి బజ్జీలు వేసింది.

"కాంతంగారూ! ఇలా మీరు ప్లేట్లలో ఒకటి తర్వాత మరొకటి వేస్తుంటే సాయంత్రంవరకు యిక్కడే కూర్చుంటాం."

రాఘవరావు మాటలకు నవ్వుకుంటూ లోపలికెళ్ళింది శ్రీమతి కాంతం.

రాఘవరావు మా నాటక సమాజానికి దర్శకుడు. అతను దర్శకత్వం వహించిన నాటకాలు ఎన్నో ప్రజాదరణ పొందాయి. పోటీలలో ప్రథమ బహుమతి నందుకున్నాయి. ఆయన ప్రతిభా విశేషాలు ఆంధ్రరాష్ట్రం నలుమూలలకు పాకిపోయాయి. అది తెలుసుకుని అతని దర్శకత్వంలో ఒక సినీమా తీయాలని కోరుతూ ఒక నిర్మాత ముందుకొచ్చాడు. స్టోరీ సెలెక్షన్, ఆర్టిస్ట్స్ సెలెక్షన్ మొదలైన వన్నీ రాఘవరావుకే వొప్పచెప్పాడు నిర్మాత.

అయిదారు నెలల నుంచి మేము ముగ్గురం సినిమా కథ అన్వేషణలో ఉన్నాం.

వర్షం జోరు తగ్గలేదు. వలిపిరి కిటికీ నుంచి లోపలకు కొడ్తూంది.

"సూర్యనారాయణా! ఆ కిటికీ తలుపులు మూసీవోయ్." రాఘవరావు చెప్పగానే తలుపులు మూసేసి సోఫాలో కూర్చున్నాడు సూర్యనారాయణ.

పకోడా, మిర్చి బజ్జీ ప్లేట్లను ఖాళీచేసిన తర్వాత శ్రీమతి కాంతం తెచ్చిన టీ సేవిస్తూ ముగ్గురం సినిమా కథ ఆలోచనలో పడ్డాం.

"ఈ మధ్య మనం ఆలోచించిన ప్లాటు ఎంతవరకు వచ్చింది?" అడిగాడు రాఘవరావు, నా వైపు తిరిగి.

"ఆ ప్లాటు గురించి ఎక్కువగా ఆలోచించలేము. ఎండింగ్ సరిగ్గా కుదరటంలేదని. అది ఎందుకులెండి-ఈ వర్షాన్ని, హోరు గాలిని చూస్తుంటే ఇరవై సంవత్సరాల క్రిందట జరిగిన ఒక సంఘటన గుర్తు కొస్తోంది." అన్నాను నేను. సిగరెట్ ముట్టించి. రాఘవరావుకు, సూర్యనారా




యణకు చెరొక సిగరెట్ యిచ్చాను. సిగర్ లైట్ కొట్టి, సిగరెట్లు ముట్టించి సోఫాలో కూర్చున్న యిద్దరూ నా వైపుకు జరిగి, సర్దుకు కూర్చున్నారు.

"శర్మా! పది పన్నెండేళ్ళ నుంచి మనం కలిసిమెలిసి తిరుగుతున్నాం. ఎప్పుడూ నువ్వీసంఘటన గురించి చెప్ప లేదా?" అన్నాడు రాఘవరావు పొగ బయటికి విడుస్తూ.

"అవును, చెప్పలేదు-గుర్తు లేక కాదు. చెప్పడానికి సందర్భం రాలేదు. సినిమా కథ అన్వేషణ విరమించి ఈ సంఘటన దెవలప్ చేసి సినిమా తీస్తే బ్రహ్మాండంగా ఉంటుందన్న ఐడియా నా కిప్పుడు తట్టింది."

"అయితే యింకా ఆలస్యం ఎందుకు?-కానీయండి, కానీయండి." అన్నాడు సూర్యనారాయణ.


మా ముగ్గురం తప్ప మిగిలిన వాళ్ళు-అంటే సూర్యనారాయణ యింట్లో ఉన్న భార్య, పిల్లలు వింటే బాగుండదన్న ఉద్దేశంతో నేనే లేచి, లివింగ్ రూమ్‌కు, మేము కూర్చున్న డ్రాయింగ్ రూమ్‌కు మధ్యనున్న తలుపును మూసేసి రాఘవరావుకు, సూర్యనారాయణకు ఎదుట ఉన్న కుర్చీలో కూర్చున్నాను.

"వర్షం యింకా తగ్గుముఖం పట్టలేదు. మనం ఈ రోజు సూర్యనారాయణ ఇంట్లో భోజనం చేయాల్సిందే!" వీధి గుమ్మంలో నుంచి బయటకు చూస్తూ అన్నాడు రాఘవరావు

"విత్ ప్లెజర్." గట్టిగా దమ్ము లాగుతూ నవ్వాడు సూర్యనారాయణ.

"శర్మా! యింకా ఆలస్యం ఎందుకు, ప్రొసీడ్!" రాఘవరావు తొందర చేశాడు.

"వినండి మరి-చాలా కాలం క్రిందట-అంటే ఇరవై ఇరవైయొకటి సంవత్స



రాల క్రిందట నేను అరకు లోయలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాను. నేను ఎక్కడికి వెళ్ళాలన్నా ఒక జీప్ నా అధీనంలో ఉండేది. అక్కడకు కొంత దూరాన మేము కట్టబోయే బ్రిడ్జి లొకేషన్ తనిఖీచేసి ప్లాను, రిపోర్టు పంపవలసిందిగా మా డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ దగ్గర నుంచి ఉత్తరువు వచ్చింది. నా ఫామిలీ హెడ్ క్వార్టర్స్ నుంచి డెలివరీకి వాళ్ళ కన్న వారింటికి వెళ్ళారు. జీప్ వేసుకుని ఎండలో బయల్దేరినా, వానలో బయల్దేరినా అడ్డు చెప్పే వారెవరూ లేరు. డిప్యూటీ చీఫ్ ఇంజనీరు ఆజ్ఞానుసారం జీప్ వేసుకుని వర్క్ స్పాట్‌కు బయల్దేరాను. నేను ఆరోజు వస్తున్న సంగతి అక్కడ ఎర్త్‌వర్క్ చేయిస్తున్న మేస్త్రీకి ముందే తెలియపర్చాం. ఆ రోజు డ్రైవర్‌కు వంట్లో బాగులేదని సెలవు తీసుకున్నాడు. నేనే జీప్‌ను డ్రైవ్ చేయాల్సి వచ్చింది. ఆ రోజూ యిలాగే పెద్ద వర్షం పట్టుకుంది. ఆఫీసునుంచి బయల్దేరినప్పుడు అంతగా లేదు. ఆ తర్వాత పెద్దదైంది. వర్షంలో జీప్ నడిపించడం తమాషాగా ఉంది. మిట్టపల్లాలు, మెలికలు తిరిగే రోడ్డు, ఆ రోడ్డుకు రెండువైపులా బారులుతీరి ఆకాశాన్ని చుంబిస్తున్న చెట్ల వరుసలు, అక్కడక్కడ కనిపించే చిన్నచిన్న గుడిసెల్లో నివసిస్తూ నిశ్చింతగా జీవితం సాగిస్తున్న కొండజాతులవాళ్ళు. 'మేము స్వేచ్ఛా జీవులం, మావి బానిస బ్రతుకులు కావు' అన్నట్టు గగనవీధుల్లో విహరించే రకరకాల పక్షులు- ఆ ప్రకృతి శోభను చూస్తూ జీప్‌ను నడుపుతున్న నా మనసు పరవశించి పోయింది. హోరుగాలితో జోరుగా కురిసే వర్షంలో ప్రయాణం సాగించవలసివచ్చినా ఎందుకీ ఉద్యోగం? ఎందుకీ బ్రతుకు అనిపించలేదు. అయిదు కిలోమీటర్లు వెళ్ళానో, లేదో ఇంజన్ ట్రబులిచ్చింది. ఎంత ప్రయత్నించినా జీప్ ముందుకు పోలేదు వర్షంలో. తడుస్తూ బానట్ తెరిచి ఇంజన్ ట్రబులేమిటో తెలుసుకోటానికి సర్వవిధాల ప్రయత్నించాను. ఫలితం దక్కలేదు. నా అవస్థ చూసి సుమారు పదిమంది కొండవాళ్ళు నా చుట్టూ చేరారు. అర్ధనగ్నంగా ఉన్న ఇద్దరు స్త్రీలు కూడా వారిలో ఉన్నారు. స్వెట్టర్, కోటు, దానిపైన రైన్‌కోటు వేసుకుని ఉన్న నేను చలికి తట్టుకోలేకపోతున్నాను. మరి శరీరం మీద సరైన గుడ్డలు వేసుకోకుండా ఆ మహిళలు ఎముకలు కొరికే చలిలో సులువుగా తిరుగుతుండటం చూసి ఆశ్చర్యపోయాను.

"బాగయేటట్టులేదు. ఎందుకలా తడుస్తారు. కూకోండి మేము ఒక్క చిటికెలో తోసేస్తాం." అన్నాడు అందులో ఒకడు.

"ఎక్కడికి?"

"ఎక్కడికేంది. నాలుగు మూరల దూరంలో బంగలా వుంది- అక్కడికి "

అక్కడకు దగ్గర్లో ట్రావెలర్స్ బంగళా వున్న సంగతి మర్చిపోయాను నేను.

"సరే తొయ్యండి" అన్నాను, జీప్‌లో స్టీరింగ్ ముందు కూర్చుంటూ.

అయిదు నిముషాల్లో జీప్ ట్రావెలర్స్ బంగళా చేరుకుంది. నేను అక్కడ వర్షంలో చిక్కడిపోయానన్న సంగతి ఎలా తెలిసిందో మరో పది నిముషాల్లో వర్క్ స్పాట్లో పనిచేస్తున్న మేస్త్రీ టి.బి.కి చేరుకున్నాడు.

ఈమధ్య కడుతూన్నవాటిలా ఆ బంగళా కూడా అధునాతనంగా వుంది. చుట్టూ పూల మొక్కలు, ప్రహరీగోడకు ముందూ వెనుక ఎత్తుగా పెరిగిన అశోక వృక్షాలు, ఆర్చిపై అల్లుకుపోయిన బోగన్‌విల్లా పూలు, కన్నుల పండుగగా ఉంది.

బంగళాలో రెండు బెడ్‌రూములున్నాయి. చలి తీర్చుకునేందుకు రెండు హీటర్లున్నాయి. శరీరాన్ని వేడి చేసుకునేందుకు కొన్ని విస్కీ సీసాలు బీరువాలో పదిలపర్చబడ్డాయి.

రిఫ్రెష్ అయి నేను గదిలో ఉన్న సోఫాలో కూర్చున్నానో, లేదో రెండు సీసాలు కార్కులు విడదీసి టేబుల్‌మీద పెట్టాడు మేస్త్రీ. ఆ ప్రక్కన రెండుగ్లాసులు నాలుగు బ్రెడ్ స్లైసులు జామ్ పూసినవి. కొన్ని బాయిల్డ్ ఎగ్స్, ఫోర్క్, నైఫ్ వరుసగా కనిపించాయి.

ఒక గంట వ్యవధిలో ఆ రెండు సీసాలు ఖాళీ చేశాను. శరీరంలో ఉన్న అన్ని భాగాలతో సంబంధం పెట్టుకుని ఉన్న కేంద్ర నాడీ మండలం నా స్వాధీనంలో ఉన్నట్టు లేదు. ఎంత ప్రయత్నించినా కూర్చున్నవాడిని లేవలేకపోయాను. కాళ్ళలో శక్తి సన్నగిలింది. మరో అరగంట అలాగే అవస్థ పడ్డాను. మైకం తగ్గలేదు. కిక్కు బాగా పైకెక్కిపోయినట్లుంది. టేబుల్ మీదున్న రెండు బ్రెడ్ ముక్కలు అందుకుని నోట్లో పెట్టుకున్నానో, లేదో కళ్ళు మూతలుపడసాగాయి. చేతులు తువ్వాలుతో తుడుచుకొని అలాగే ప్రక్కన మంచం మీద వాలిపోయాను. నిద్ర పూర్తిగా పట్టిందో మగత నిద్రలో ఉన్నానో నాకే తెలియని పరిస్థితిలో అర్ధరాత్రి ఉరుములతో కురుస్తోన్న వర్షానికి కళ్ళు మెల్లగా తెరిచాను. మెత్తగా తగిలిన స్పర్శకు శరీరం పరవశించిపోయింది. వెచ్చగా, హాయిగా వున్న అనుభూతి! మైకం పూర్తిగా తగ్గిన తర్వాత గాని నా ఉనికి నాకు తెలియలేదు. కళ్ళు నులుపుకుని చూశాను. అంతవరకు కలిగిన అనుభూతి, రాత్రి వరకాంతతో పొందిన కొన్ని క్షణాల సుఖం కలకాదన్న విషయం, మంచం మీద పడుకుని, సన్నజాజి మాలతీలతలా అల్లుకుపోయిన కన్నెపిల్లను చూసిన తర్వాత తెలుసుకున్నాను. ఆమె మంచి యౌవనంలో వుంది. మేలిమిబంగారు ఛాయ. పొందికగా ఉన్న అవయవపుపొంగులు–

## ఆనందచంద్రిక

### పశ్చిమానికి వెడితే కల్లు తాగడానికేనా?

వారుణీ అంటే పశ్చిమ దిక్కు. వారుణీ అంటే కల్లు. పడమటికి వెళ్ళినప్పుడు తాగనివాడైనా తాగినవాడి అవస్థనే పొందుతాడు. అందుకు సూర్యుడే ఉదాహరణ. సూర్యుడు తాగాడా? అంటే తాగలేదు అనే చెప్పాలి. అయినా అతడిది తాగినవాడి పరిస్థితిగానే ఉంది.

కరసాదో మ్బరత్యాగ స్తేజోహానిః సరాగతా।
వారుణీ సంగ జావస్థా భానునాప్యను భూయతే॥

చేతులుడీలా అయిపోవడం (కిరణాలు జారిపోవడం), బట్ట జారిపోవడం (ఆకాశాన్ని విడవడం), ముఖంలో చురుకు తగ్గిపోవడం, ఎర్రబడిపోవడం ఇవన్నీ వారుణీ పంపం వల్ల ఏర్పడిన లక్షణాలు (పడమటి దిక్కుకు పోగానే) సూర్యుడి చేత కూడా అనుభవింప బడుతున్నాయి.

—సౌభరి

ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షిస్తాయి. ఎర్ర రంగులో ఉన్న నేతచీర కట్టుకున్న ఆమె నేను కళ్ళు తెరవగానే సిగ్గుతో కళ్ళు మూసుకుంది. ఆ తర్వాత గబ్బునలేచి బయటకు పరుగెత్తిపోబోయింది.

"ఆగు!" అన్నాను లేచి బట్టలు సర్దుకుంటూ.

ఎంత అందం!— ఎటువంటి సుందర విగ్రహం!!

గదిలోకి వచ్చి నా మంచం మీద పడుకుని నే చేసిన చీకటి తప్పుకు కారణభూతురాలైన ఆమెకు ఏ శిక్ష విధిస్తే న్యాయం!— ఆలోచించాను. అసలు నన్నీ పరిస్థితిలోకి దించినవాడు ఆ మేస్త్రీ కదూ! ఇందులో ఆమె తప్పులేదు. ఆ లావణ్యాన్ని చూస్తుంటే దగ్గరగా తీసుకుని ఎర్రగా ఉన్న ఆమె లేత పెదాలను స్పృశించా లనిపించింది.... పరిస్థితుల ప్రభావం వలన ఒకసారి నేరం చేసిన దోషి మళ్ళీ అదే నేరం చేయటానికి వెనుకాడబోవచ్చు. కాని తెలియని మైకంలో చేసిన తప్పును మళ్ళీ చేయటానికి అంతరాత్మ అంగీకరించలేదు.

"ఇలారా!"

భయంతో మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ నా ముందు వచ్చి నిలబడింది.

"నీ పేరు?"

"లచ్చి."

"ఊరు?"

"బొబ్బర."

"అక్కడ నుంచి యిక్కడి కెందుకొచ్చావ్?"

"నాను యిక్కడే ఉండుస్తుంటా."

"నీకు తెలుగు తెలుసా?"

"మాను తెలుగోలమేనండి. మా అయ్య యిసాకపట్నం నుంచి ఎప్పుడో వచ్చి



జననం 1932 ఆగస్టు 31. ఆంధ్ర యూనివర్సిటీలో డిగ్రీ తీసుకున్నాను ఉద్యోగరీత్యా మద్రాసులో ఉన్నప్పుడు ప్లవ సంవత్సర ఉగాది సందర్భాన దక్షిణరైల్వే ఆంధ్రకళామండలి నిర్వహించిన కథానికల పోటీలో మొదటి బహుమతిని. హైద్రాబాద్ వచ్చిన తర్వాత 1974 దీపావళి కథలపై ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతిని అందుకున్నాను 1-2-1974 తేదీ ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురింపబడిన "నీడలేని ఆడది" కథతోపాటు సుమారు యాభై కథలు— ఆంధ్రప్రభ, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, స్వతంత్ర, ప్రగతి, విపుల, జయశ్రీ, ప్రభవ మొదలైన పత్రికల్లో ప్రచురింపబడ్డాయి. జంట నగరాల్లో ప్రముఖ నాటక సంస్థ "కళాభారతి"కి కొన్ని సంవత్సరాలనుంచి గౌరవ కార్యదర్శిగా వుంటున్నాను. నలుగురు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం. నా శ్రీమతి సరోజ నే రాసిన ప్రతి కథకు మొదటి పాఠకురాలు. ఉద్యోగం దక్షిణ మధ్య రైల్వేలో.

ఆంధ్రజ్యోతి సంపాదకులకు కృతజ్ఞత.

—రాపిపల్లి నారాయణరావు

యిక్కడుండిపోనాడు" ఆమె నవ్వింది.

"సరే. యీ వందరూపాయలు తీసుకుని చీర కొనుక్కో—" జేబులో నుంచి వందరూపాయల నోటు తీసి యివ్వబోయాను.

"అయ్యబాబో. నాకొద్దండి. డబ్బు తీసుకుంటే కొడ్తాడండి."

"ఎవరు—ఆ మేస్త్రీనా?"

ఆమె జవాబు చెప్పలేదు.

"ఫర్వాలేదు— యీ డబ్బు తీసుకో!" అంటూ బలవంతంగా ఆమె చేతిలో వందరూపాయల నోటు పెట్టాను.

నోటు తీసుకుని మొలలో దోపి. రెండు చేతులు జోడించి నా కాళ్ళకు దండం పెట్టింది.

"నీకు ఎప్పుడైనా ఏదైనా అవసరముంటే మేస్త్రీ ద్వారా కబురు పంపించు."

అలాగేనని ఆమె తలూపుకుంటూ బయటకు వెళ్ళింది. ఆ తర్వాత నేను బ్రేక్‌ఫాస్ట్ తీసుకుని వర్క్‌స్పాట్‌కు బయల్దేరాను.

ఈ సంఘటన జరిగిన అయిదారు నెలలకే నాకు అక్కడ నుంచి విశాఖపట్నం బదిలీ అయింది. అప్పటి నుంచి ఈ ఊళ్ళోనే పని చేస్తున్నాను."

కథ చెప్పడం కొన్ని క్షణాలు ఆపి — రాఘవరావు, సూర్యనారాయణ వైపు చూసి అడిగాను - కథ ఎలా సాగుతోందని.


"ఎక్సెలెంట్ శర్మగారూ! ఎలాగైనా మీరు రచయిత. ఉన్నది లేనట్టు లేనిది వున్నట్టు చెప్పగల సమర్థులు ...అది సరే. ఆ తర్వాత?" సూర్యనారాయణ అడిగాడు.

"ఆ తర్వాత యింకేముంటుంది? - రామశర్మకు విశాఖపట్నం బదిలీ అయిపోయింది కదా!" అన్నాడు రాఘవరావు.


"ఆ కథ అంతటితో ముగియలేదు!" చెప్పాను నేను.

"అయితే కంటిన్యూ చేయి శర్మా!" రాఘవరావు కోరిందే తడవుగా మళ్ళీ కథ చెప్పడంలో లీనమైపోయాను.


"అరకు నుంచి విశాఖపట్నం చేరుకున్న తర్వాత ఆ లచ్చి భోగట్టా ఏమీ తెలియలేదు —ఎన్నోసార్లు రైళ్ళలో ప్రయాణం



చేస్తూ కొంత మందితో పరిచయం ఏర్పరచు కుంటాం. అయితే కొన్ని గంటల తర్వాత గమ్యస్థానం చేరుకుంటాం. ఆ స్టేషన్లో దిగినతోడనే మనతో ప్రయాణం చేసిన వారిని మరిచిపోతాం అది సహజం. అలాగే లచ్చిని కూడా నేను పూర్తిగా మరచి పోయాను. ఈ మధ్య — అంటే ఒక నెల రోజుల క్రిందట చిత్ర విచిత్ర సంఘట నలు వినడంజరిగింది. మా పెద్దవాడు వాసు మీకు తెలుసు కదా! వాడికి ఇరవై ఏళ్ళు నిండాయి. బి. కామ్. ఫైనలియర్ చదువు తున్నాడు. కామ్‌గోయింగ్ ఫెలో. ఎక్కడి కైనా బస్సులోనే పోతాడు గాని సైకిల్ మీద. స్కూటర్ మీద వెళ్లనే వెళ్ళడు.




ఒక ఆదివారంనాడు సైకిల్ తొక్కుతూ సీతమ్మ దారవై పుపోతూ దారిలో క్రింద పడ్డాడని. అలా పడినప్పుడు వాడి చేతిలో ఉన్న సంచి నుంచి కొన్ని కోడి గ్రుడ్లు క్రిందకు దొర్లాయని—అది తన కళ్ళతో స్వయంగా చూసినట్టు మా ఆఫీసులో హెడ్ క్లార్కు చెప్పాడు. మా వాసు సైకిల్ మీద వెళ్ళడం. కోడిగ్రుడ్లు కొనడం యిదేదో మిస్టరీగా ఉందని తలచాను. ఆ తర్వాత ఒకరోజు హోటల్లో కాఫీ త్రాగి బయటకు వస్తున్నప్పుడు ఎవరో ఒక అబ్బాయి వచ్చి "సారీ బ్రదర్. పుస్తకం తీసుకొని చాలా రోజులైంది. తిరిగి వెంటనే యివ్వలేక పోయాను. రిటర్న్ విత్ థాంక్స్—" అంటూ ఇండియన్ హిస్టరీబుక్ వాసుచేతుల్లోపెట్టి పోయాడట. "నేను యివ్వ లేదురా"అని చెబుతున్నా. - "జోక్ చేయకు బ్రదర్" అంటూ గబగబా వెళ్ళిపోయా డట. మా వాడిది కామర్స్. వాడికి హిస్టరీ సబ్జెక్టులేదు నేనుఒకసారి డ్యూటీ మీద అరకు వెళ్ళవలసివచ్చింది. పనిముగించుకుని అరకు నుంచి బొర్ర వెళ్ళి లచ్చిని గురించి విచారిం చాను. లచ్చి ఇరవై సంవత్సరాల క్రిందట కొడుకు పుట్టగానే కన్ను మూసిందని. ఆ కొడుకు విశాఖపట్నంలో షెడ్యూల్డు కులాల సంఘం ఇచ్చిన గ్రాంటుతో బి.ఏ. చదువుతున్నాడని తెలుసుకున్న తరువాత ఈ మిస్టరీ ఎలా జరిగిందో అర్థంచేసుకు న్నాను.... సూర్యనారాయణగారూ! ఆ లచ్చి కొడుకుని నేనింతవరకు చూడలేదు.

కేశవర్ధిని...
పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం

పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనే

అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్దిచుక్కల కేశవర్ధినిని ఒక చెంబాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగ లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




OBM 8473 TG

కేశవర్ధిని
తలనూనె

కేశవర్ధిని ప్రోడక్ట్స్ (మద్రాసు)
మద్రాసు-600 092

# జనరల్ నాలెడ్జ్-క్విజ్

1. మన భారత జాతీయ విహంగం ఏది?
2. భారత ప్రభుత్వ సూక్తి ఏ గ్రంథం నుంచి స్వీకరించారు- ఆ సూక్తి ఏది?
3. భారత జాతీయ పుష్పం ఏది?
4. రాజ్యాంగం ద్వారా పౌరులకివ్వబడ్డ హక్కులెన్ని?
5. అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది.
6. నెమలి సింహాసనం ఎక్కిన మొదటి మొగల్ చక్రవర్తి.
7. భారతీయుడైన "పాణిని" ఔన్నత్యానికి కారణం.
8. అక్బరు రెవెన్యూ మంత్రి పేరేమిటి?
9. "సర్వెంట్స్ ఆఫ్ ఇండియా" స్థాపించినది.
10. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ స్థాపకుడు.

నిర్వహణ :
ఎం.డి. సౌజన్య

సమాధానాలు

1. నెమలి
2. మండుకోపనిషత్తు- సత్యమేవ జయతే
3. పద్మం
4. ఏడు
5. శంకరాచార్యులు
6. షాజహాను
7. సంస్కృత వ్యాకరణ కర్త
8. తోడర్‌మల్
9. గోపాలకృష్ణ గోఖలే
10. మదన మోహన మాలవ్యా

వాడు బహుశా మావాసులాగ ఉండితీరాలి. వాడు యీ ఊళ్ళోనే బి.ఏ.చదువుతున్నాడు. మీరు లెక్చరర్ కదా! ఏ కాలేజీలో చదువుతున్నాడో భోగట్టా చేయండి!" అంటూ నా కథ ముగించాను.

"చాలా బాగుంది. తెలుగు సినిమాకు పనికివచ్చే కథ. ఈవిషయం ముందే తెలుస్తే మీ వాసుని, ఆ అబ్బాయిని పెట్టి- "రాజా-పేద" లాంటి సినిమా తీసేవాళ్ళం కదా!" అన్నాడు సూర్యనారాయణ.

"ఇప్పటికైనా మించిపోయేది లేదుగా" రాఘవరావు ఏదో ఆలోచనలో పడ్డాడు.

"ఇంతకీ అబ్బాయి పేరు తెలుసుకో లేదా?" సూర్యనారాయణ నావైపు తిరిగాడు.

"చెప్పడం మరిచాను- అబ్బాయి పేరు బోసు." చెప్పాను.

"నో ప్రాబ్లెమ్. ఒకటి రెండు రోజుల్లో ఆ అబ్బాయిని మీ దగ్గరకు తీసుకువచ్చే పూచీ నాది. ఓ. కే." అన్నాడు సూర్యనారాయణ.

"సరే లేవోయ్. ముందు అతను ఏ కాలేజీలో చదువుతున్నాడో తెలుసుకో.ఆ కుర్రాడిని యిక్కడకు తీసుకువచ్చేకంటే మనమే అక్కడకు వెళ్ళి కలుసుకుందాం. ఏమంటావ్ శర్మా?" రాఘవరావు అడిగాడు.

"దట్సాల్ రైట్!"

"సరే. వర్షం కూడా తగ్గింది. నేను వెళ్తాను. మళ్ళీ ఆదివారం యీ కథ గురించి డిస్కస్ చేద్దాం." అంటూ రాఘవరావు లేచాడు.

నేను స్కూటర్ మీద యింటికి వచ్చాను.

* * *

ఆ మర్నాడు ఆఫీసునుంచి యింటికి వచ్చేసరికి శ్రీమతి ముసుగేసుకుని. దుప్పటి కప్పుకుని పడుకుంది.

"వంట్లో బాగులేదా?" అడిగాను.

జవాబు చెప్పలేదు.

"జరిగిందేవిటో చెప్పు. చెప్పకుండా ఎలా తెలుస్తుంది?" గట్టిగా అన్నాను.




"నే విన్నది నిజమేనా?" అడిగింది.

"ఏవిటది?"

"అరకు లోయ కథ" –ముసుగు తీసి తలపైకెత్తింది.

"ఓ అదా! అందుకా యీ అలక...." ఎవరు చెప్పారు?"

"కాంతం."

"అయితే నువ్వు నమ్మేశావ్! నేనెప్పుడైనా నీతో అబద్ధం చెప్పానా? మాట్లాడవేం. వాళ్ళేదో సినిమాకొక కథ రాయమన్నారు. కథ చెబితే థ్రిల్ ఉండదు. సస్పెన్సు ఉండదు. అసలు ఆ కథ బాగులేదు. మరో కథ ఆలోచించమంటారు. అందుకని జరిగిన ఇన్సిడెంట్‌లా ఏదో ఒకటి అల్లిచెప్పాను. వాళ్ళు నిజమని నమ్మేశారు. శ్రీమతి కాంతానికి చెప్పి ఉంటారు. ఆవిడ వెంటనే పని కట్టుకువచ్చి నీ చెవిలో వేసింది."

"అయితే ఇదంతా మీ కల్పనా?!" లేచి నిలబడింది.

"నేను రచయితనన్న సంగతి మర్చిపోయావా?"

"వెరీ సారీ అండీ. అనవసరంగా మీ మనస్సు నొప్పించాను" అంది నన్ను వాటేసుకుంటూ.

"అవతల పిల్లలు రాగలరు. ఏవిటిది చిన్నపిల్లలా?" అనేసరికి ఆమె వంటింట్లోకి పరుగెత్తింది, కాఫీ తీసుకురావటానికి.

నిర్మాతలు సినిమా కథను జరిగిన కథలా చూపెట్టడానికి ప్రయత్నిస్తారు. జరిగిన కథను సినిమా కథగా చెప్పి శ్రీమతిని నమ్మించగలిగానన్న సంతృప్తితో ఆ రాత్రి హాయిగా నిద్రపోయాను.